జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 23 | మే | 2025 ◆ పేజీలు : 5

# గిరిజన మహిళా సొసైటీలకే ఇసుకర్యాంపుల నిర్వహణ బాధ్యత

- ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, మే 22, ప్రజాజ్యోతి :** గిరిజన గ్రామాల్లో పిసా చట్టం ప్రకారం ఆదివాసీ గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకుని జీవనం పెంపొందించుకుని తమ గ్రామాల్లో కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందదానికి గిరిజన మహిళా సొసైటీలకే పూర్తిస్థాయిలో బాధ్యతలు

మిగతా 2 లో...





- సిండికేట్ గా మారి రైతులను ముంచుతుండ్రు
- వ్యాపారులు ఆడిందే ఆట.. పాడిందే పాట
- వేరుశనగ రైతుకు కన్నీళ్లు తెప్పిస్తున్న ధర
- ఆరుగాలం కష్టం.. ఆవిరి
- ఏ రైతును కదిలించిన కన్నీళ్ళ గాథలే
- పరిష్కరించాల్సిన అధికారులు పత్తా లేరు

2 లో..

# దళారీ చెప్పిందే ధర..!?

దళారీల మాయతో వేరుశనగ రైతు చిత్తవుతున్నాడు..అన్నదాతలు ఆరుగాలం కష్టపడి వేరుశనగ పంట పండించిన రైతుకు చివరకు అన్యాయమే జరుగుతుంది. వ్యాపారులు కుమ్మక్కై నిండా ముంచుతున్నారని, సిండికేట్ గా మారి తక్కువ ధర చెల్లిస్తున్నా .. అడిగే వారు కూడా లేక రైతన్నలు ఆందోళనలో చెందుతున్నారు. కోటి ఆశలతో పంట పండించి అమ్మకానికి సిద్ధం చేస్తే దళారులు కనీసం పెట్టుబడి కూడా రానివ్వడం లేదని గిట్టుబాటు ధర కోసం ఆందోళన వ్యక్తం చేసినా... నిరాశే మిగులుతుందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. విధిలేక తెచ్చిన పంటను వెనక్కి తీసుకెళ్ళే పరిస్థితి లేక... వచ్చినకాడికి అమ్మకమో చేయాల్సిన పరిస్థితి అన్నదాతలది. కష్టాన్ని నమ్ముకుని ఎన్నో ఆశలతో వేరుశనగ పంట వేసిన ఏ రైతును కదిలించిన కన్నీళ్ల గాథలే కనిపిస్తున్నాయి.



◆ అశ్వారావుపేట, ప్రజాజ్యోతి



# రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 22, ప్రజాజ్యోతి :** జిల్లా వ్యాప్తంగా ఉన్న రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం జల్ సంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంట ఇంకుడు గుంతలు నిర్మించడానికి చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రహదారి వెంట ఇంకుడు గుంతలు ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వర్షపు నీరు నేలలోకి ఇంకి భూగర్భ జల మట్టం పెరుగుతుంది. తద్వారా నీటి కొరత సమస్య పరిష్కారం అవుతుందని , అదేవిధంగా రహదారులపైన నీరు నిల్వకుండా రోడ్లు పాడైపోకుండా ఉంటాయని అన్నారు. ఇంకుడు గుంతలు రోడ్ల పక్కన, వర్షపు నీరు నిల్వడానికి ఎక్కువ అవకాశం

మిగతా 2 లో...

# సింగరేణి సేవా సమితి స్టాల్ ను సందర్శించిన ప్రపంచ సుందరీమణులు

- సేవా సమితి ఉత్పత్తులపై ప్రశంసలు



**కొత్తగూడెం సింగరేణి, మే 22,ప్రజాజ్యోతి:** ప్రపంచ అందాల పోటీల నేపథ్యంలో గురువారం హైదరాబాద్ లోని శిల్పారామాన్ని సందర్శించిన అనంతరం ప్రపంచ సుందరీమణులు పక్కనే ఉన్న ఇందిరా మహిళా శక్తి బజారును సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి స్వయం ఉత్పత్తిదారుల వస్తు విక్రయశాలను కూడా వారు సందర్శించారు. వివిధ ఏరియాల నుండి సింగరేణి సేవా సమితిలో శిక్షణ పొందిన మహిళలు తయారుచేసి విక్రయశాలలో ఉంచిన బ్యాగులు, చేతి పర్సులు, మగ్గం వర్క్ చేసిన దుస్తులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విక్రయశాలలో ఉన్న స్వయం ఉత్పత్తి యూనిట్ల మహిళలతో ముచ్చటించి సెల్ఫీలు దిగారు. వివిధ ఉత్పత్తుల తయారీ గురించి

మిగతా 2 లో...

# నియోజకవర్గంలో రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం

- అభివృద్ధి నిర్మాణాల నాణ్యతను అధికారులు నిత్యం పర్యవేక్షించాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- రూ.157.5లక్షల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



కొత్తగూడెం కలెక్టరేట్, మే 22, **ప్రజాజ్యోతి:** పాల్వంచ మండల పరిధిలోని మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని కొత్తగూడెం శాసన సభసభ్యులు కూనంనేని సాంబశివ రావు ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల్లో రూ.157.5 లక్షల నిధులతో

మిగతా 2 లో...

# గిరిజన మహిళా సొసైటీలకే ఇసుక ర్యాంపుల నిర్వహణ బాధ్యత

(మొదటి పేజీ తరువాయి... )


అప్పగించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న మహిళా సొసైటీలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న మహిళలు కాంట్రాక్టర్లు, బినామీలను నమ్మి ర్యాంపుల నిర్వహణ వారికి అప్పగించకుండా ఐకమత్యంతో గోదావరి నుంచి ఇసుక వెలికితీత, నిర్వహణ బాధ్యత, ఉత్పత్తి స్థాయిలో ఏజెన్సీ ప్రాంతంలోని ఆయా గ్రామాల్లో ఉన్న సొసైటీలు సొంతంగా ఇసుక ర్యాంపులు నిర్వహించుకోవడానికి ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏజెన్సీలో గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవాలన్నారు. ర్యాంపుల నిర్వహణ తీరు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ర్యాంపులు నిర్వహించే గిరిజన మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారై ఉండాలని, బినామీలను దరిచేరనీయవద్దని, ఇసుక సరఫరాకు సంబంధించి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని ఇలా ఇసుక ర్యాంపుల నిర్వహణ బాధ్యత తీసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇసుక ర్యాంపులు నిర్వహించుకునే గిరిజన మహిళలకు "సాంకేతిక సహకారంతో పాటు ఆర్థిక సహకారం, మహిళలకు తగిన శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక అధికారులను నియమించి వారి సలహాలు, సూచనలతో ముందుకుసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసా స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడీ మైన్స్ దినేష్ కుమార్, ఏజెన్సీలోని ఆయా గ్రామాల సొసైటీల మహిళలు పాల్గొన్నారు.

# రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి... )

ఉన్న ప్రాంతాలను గుర్తించి గ్రామ, మండలం జిల్లాస్థాయిలో మార్కింగ్లు పెద్ద ఎత్తున చేయాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మార్కింగ్ చేసిన ప్రదేశాలలో జెసిబి ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఏఈల పర్యవేక్షణలో ఇంకుడు గుంతలను తవ్వాలన్నారు. అనంతరం స్థానికంగా దొరికే చిన్న రాళ్లను గుంతలో నింపాలన్నారు. రానున్న వర్షాకాలంలో చుక్క వర్షపు నీరు కూడా వృధా కాకుండా భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన పద్ధతిలో చేపట్టాలని, వర్షపు నీరు గుంతలోకి చేరే విధంగా మాత్రమే నిర్మాణం ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇంకుడు గుంత నిర్మాణం అనంతరం త్రవ్విన మట్టిని అలా వదిలేయడం ద్వారా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి ఎటువంటి ఉపయోగం ఉండదని, కావున ఇంకుడు గుంత నిర్మించిన వెంటనే మట్టిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జల్ సంజయ్ జన్ భాగి దారి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. దేశంలోనే జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని ఇంకా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి మొదటి స్థానంలో నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# సింగరేణి సేవా సమితి స్టాల్ ను సందర్శించిన ప్రపంచ సుందరీమణులు



(మొదటి పేజీ తరువాయి... )

అడిగి తెలుసుకున్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు చక్కగా ఉన్నాయంటూ ప్రశంసలు కురిపించారు. ప్రపంచ స్థాయి సుందరీమణుల నుంచి ప్రశంసలు అందుకోవడం మాకు గర్వకారణమని సమితి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించిన సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పించిన సీఎండీ ఎన్.బలరామ్ కు స్టాల్ లో ఉన్న సేవా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మారుమూల ప్రాంతంలో ఉన్న తమకు హైదరాబాద్లో స్టాల్ తో పాటు వసతి , రవాణా సదుపాయాన్ని కల్పించడమే కాకుండా ప్రపంచ సుందరీమణుల ను ఇక్కడకు తీసుకొచ్చి తమ ఉత్పత్తులకు ప్రచారం కల్పించిన సెర్ఫ్ సీఈవో దివ్యా దేవరాజన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# దళారీ చెప్పిందే ధర...

**అశ్వారావుపేట, మే 22, ప్రజాజ్యోతి:** దళారీల మాయతో వేరుశనగ రైతు చిత్తవుతున్నాడు..అన్నదాతలు ఆరుగాలం కష్టపడి వేరుశనగ పంట పండించిన రైతుకు చివరకు అన్యాయమే జరుగుతుంది. వ్యాపారులు కుమ్మక్కై నిండా ముంచుతున్నారని, సిండికేట్ గా మారి తక్కువ ధర చెల్లిస్తున్నా .. అడిగే వారు కూడా లేక రైతన్నలు ఆందోళనలో చెందుతున్నారు. కోటి ఆశలతో పంట పండించి అమ్మకానికి సిద్ధం చేస్తే దళారులు కనీసం పెట్టుబడి కూడా రానివ్వడం లేదని గిట్టుబాటు ధర కోసం ఆందోళన వ్యక్తం చేసినా... నిరాశే మిగులుతుందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. విధిలేక తెచ్చిన పంటను వెనక్కి తీసుకెళ్ళే పరిస్థితి లేక... వచ్చినకాడికి అమ్మకమో చేయాల్సిన పరిస్థితి అన్నదాతలది. కష్టాన్ని నమ్ముకుని ఎన్నో ఆశలతో వేరుశనగ పంట వేసిన ఏ రైతును కదిలించిన కన్నీళ్ల గాథలే కనిపిస్తున్నాయి.వేరుశనగ విత్తనాలకే వేలకు వేలు ఖర్చుపెట్టి కొనుగోలు చేస్తున్నామని, కూలీలు, ఎరువులు తదితర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయని, గిట్టుబాటు ధర విషయంలో మాత్రం ప్రభుత్వం గానీ వ్యాపారులు గాని కనీస ఆలోచన చెయ్యటం లేదని నిరాశ చెందుతున్నారు. మార్కెట్లో వస్తున్న ధరలతో పంట పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి లేదని, వేరుశనగ కొనుగోలు చేసే వ్యాపారులు కుమ్మక్కయ్యారని ఆరోపిస్తున్నారు. పంట పండించి చేతి కందగానే వేరుశనగ రైతులు కోటీ ఆశలతో ఎదురుచూస్తే దళారులు రైతును మోసం చేస్తూ ,వారు చెప్తున్న ధరలు కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. పంట పండించటానికి పెట్టిన పెట్టుబడులు సైతం రావడం లేదని అన్నదాతలు ఆందోళన చెందుతూన్నారు.. తమ కష్టాన్ని నిందించుకోవడం తప్ప ఎవరినీ ఏమి చేయాలేని, అడగలేని పరిస్థితి వేరుశనగ రైతుది.

### వ్యాపారులు ఆడిందే ఆట... పాడిందే పాట

వేరుశనగ రైతు విషయంలో వ్యాపారులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతుంతుంది. రైతుల పక్షాన మాట్లాడే వారు, వారికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే నాథుడే కరువయ్యాడు. రోజురోజుకూ వేరుశనగ ధరలు తగ్గుతున్నా.. ఎవర్ని



ఏమి అడగాలో తెలియ ని పరిస్థితిలో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. వ్యాపారులంతా ఏకతాటిపైకి వచ్చి రైతు శ్రమను కష్టాన్ని కనీస పరిగణములో కూడా తీసుకోకుండా ఓ సిండికేట్ గా మారి ధరను నిర్ణయించడంతో పాటు అదే ధరకు రైతులు ఇవ్వాల్సిన పరిస్థితిని కలిపిస్తున్నారు. ఏది ఏమైనా దళారుల దురాశకు నష్టపోతున్నది రైతులేనన్నది బహిరంగ సత్యం.

### పెట్టుబడి ఎక్కువ.. ధర తక్కువ..

గతంతో పోలిస్తే వేరుశనగ సాగుకు పెట్టుబడి చాలా ఎక్కువైందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు కనిష్ఠంగా 10క్వింటాళ్ల వేరుశనగ దిగుబడి రావాలని రైతులు చెబుతున్నారు. వాతావరణ పరిస్థితుల వల్ల ఏడు క్వింటాళ్లు కూడా దాటడం లేదని వాపోతున్నారు. వేరుశనగ విత్తనాలు క్వింటా రూ.14వేలకు కొనుగోలు చేశామని, పొలం చదును, ఎరువులు, నూర్పిడి కూలీల ఖర్చు మొత్తం కలిస్తే ఎకరాకు దాదా పు రూ.50వేల వరకు ఖర్చు వస్తుందని, ఎకరా వేరుశనగ విక్రయిస్తే రూ.35వేల వరకు మాత్రమే వస్తుందని, చేసిన కష్టం కూడా గంగపాలు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గత్యంతరం లేక అమ్మాల్సి వస్తుంది..

**నక్క రాంబాబు, వేరుశనగ రైతు అశ్వారావుపేట**

పండిన పంట దాచుకునే పరిస్థితి లేకపోవడం రేటు పెరుగుదలపై ఆశగా ఎదురుచూస్తే , అప్పులు తీరే



అవకాశం కూడా లేదు అందుకే నష్టపోతున్నామని తెలిసినా, గిట్టుబాటు కాకపోయినా అడిగిన రేటుకి పండించిన పంటను అమ్మాల్సిన పరిస్థితి వస్తుంది. దళారుల రాజ్యంలో రైతు తీవ్ర నష్టాల పాలవుతున్నాడు. ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన కొనుగోలుదారుడు చేసే మోసానికి రైతు బలి కాక తప్పట్లేదు.

### రైతుల దగ్గర కొనే ధర మాత్రమే తగ్గింది...

**కన్నా గోపాలకృష్ణ, వేరుశనగ రైతు..అశ్వారావుపేట**

నేడు వేరుశనగ రైతు ధర పతనమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు.. అదేమి చిత్రమో మార్కెట్లో వేరుశనగ నూనె ధర పెరుగుతున్న రైతు దగ్గరకొనే వేరుశనగ ధర మాత్రం సగానికి సగం తగ్గిపోయింది గత సంవత్సరం రూ.8500 ఉండగా నేడు రూ.5500గా ఉంది.. వేరుశెనగ వేసిన ప్రతి రైతు ఎకరానికి రూ.40 వేలకు పైగా నష్టపోతున్నాడు.. వేరుశనగ ధరలు ఎందుకు ఇంత దిగజారుతున్నాయి అంటే సమాధానమే లేదు. ప్రభుత్వం స్పందించి ఆదుకోకపోతే తీవ్ర నష్టాలు తప్పవు.

### రైతు నష్టపోకుండా చర్యలు తీసుకుంటాం...

**శివరామ్ ప్రసాద్ వ్యవసాయ అధికారి, అశ్వారావుపేట**

వేరుశెనగ కొనుగోలుకు ప్రత్యేక బోర్డు అందుబాటులో లేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ ,అధికారులుతో కలిసి సమన్వయం చేసుకుంటూ రైతులు నష్టపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటాం.

# నియోజకవర్గంలో రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి... )



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ పల్లెల్లో ప్రగతి కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో తనపై అపారమైన నమ్మకంతో నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలకు మౌలిక వసతులు కల్పన బాధ్యతను విస్మరించనని అన్నారు. పోడు పట్టాల సమస్యపై ప్రత్యేక దృష్టిసారించి సమస్యకు పరిష్కారం చూపించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ రామకృష్ణ, ఎలక్ట్రిక ఏడి ఈ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండా వెంకన్న, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, గిరి, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, జకరయ్య, వేములపల్లి శ్రీను, రంజిత్, శ్రీను, చెన్నయ్య, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ: డిఎస్ పి రెహమాన్



**కొత్తగూడెం క్రైమ్, మే 22, ప్రజాజ్యోతి** : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు, గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. భాగ్యరెడ్డి అసలు పేరు మ్యాదరి భాగయ్య అని, ఎన్నో పోరాటాల ఫలితంగా వర్మ అనే బిరుదు వచ్చిందని పేర్కొన్నారు. సమాజంలో అందరూ సమానమే అని, సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేసారని స్పష్టం చేసారు. అణగారిన, దళితుల అభివృద్ధికి విద్యాసంస్థలు నెలకొల్పి వారి జీవితాల్లో విద్య తో వెలుగులు నింపారని కొనియాడారు. జగన్ మిత్ర మండలిని స్థాపించి దళితుల చైతన్యం కోసం పాటుపడ్డారని వివరించారు. దేవదాసి, జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి వారి కోసం కృషి సల్పారని తెలిపారు. వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని, ప్రతిఒక్కరూ వారినీ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్.ఐ లాల్ బాబు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎం.టి.ఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రగిరికి పోటెత్తిన భక్తజనం

- హనుమాన్ భక్తులతో కిటకిటలాడిన ఆలయం
- వేలాదిమంది హనుమాన్ భక్తులు దీక్షల విరమణ





**భద్రాచలం, మే 22, ప్రజాజ్యోతి :** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భద్రాచలం పవిత్ర పుణ్యక్షేత్రానికి భక్తులు పోటెత్తారు. గురువారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో హనుమత్ భక్తులు దీక్ష తీసుకుని రామాలయానికి వచ్చి దీక్ష విరమణ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా తెల్లవారుజామునుంచే రామాలయంలోని దాసాంజనేయ స్వామికి సుప్రభాత సేవ నిర్వహించారు. ఆలయంలోని ఆంజనేయస్వామివారికి ప్రత్యేక అభిషేకం గావించి తమలపాకులతో విశేష అర్చన చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో స్వామివారి దర్శనం, ప్రసాదాల పంపిణీకి ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని కరీంనగర్, అదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి సుమారు 60వేల మంది హనుమత్ భక్తులు మూడు రోజులుగా ఆలయానికి చేరుకున్నారు. హనుమాన్ భక్తులతో రామాలయం కిటకిటలాడింది. దీక్ష విరమణ అనంతరం స్వామివారి దర్శనానికి, దర్శనం అనంతరం ప్రసాదాల కౌంటర్ల వద్ద క్యూలైన్లలో బారులుతీరారు. హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తొలుత హనుమాన్ భక్తులు గోదావరిలో పవిత్ర స్నానాలు ఆచరించి అనంతరం దీక్షవిరమణ చేపట్టి స్వామివారి దర్శనం చేసుకుని పులకించిపోయారు. హనుమాన్జయంతిని పురస్కరించుకుని భద్రాచలం ఆర్టీసీ డిపోకు గత మూడు రోజుల నుంచి హనుమాన్ భక్తుల తాకిడికి రూ.60 లక్షల మేరకు ఆదాయం వచ్చినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

### స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తెల్లం

హనుమజ్జయంతి సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రామాలయంలోని ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా భద్రాచలంలోని ఆంజనేయ ఆలయాలతో పాటు పలు ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## భద్రాచలం తహశీల్దార్గా జగదీశ్వర ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**భద్రాచలం, మే 22, ప్రజాజ్యోతి :** భద్రాచలం నూతన తహశీల్దార్గా జగదీశ్వరప్రసాద్ గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహశీ ల్దార్ గా పనిచేసిన శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం బదిలీ చేయ డంతో ఆయన స్థానంలో జగదీశ్వరప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. నూతన తహశీల్దార్ కు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## అండగా ఉంటాం.. అధైర్య పడవద్దు

- బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**అశ్వారావుపేట, మే 22,ప్రజాజ్యోతి:** మండలంలోని వినాయకపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వేల్పుల కిషోర్ భార్య రూపవతి ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతిచెందారు. విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు గురువా రం కిషోర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. రూపవతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆయన ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. వారికి ఆర్థిక సహాయం అందించి అధైర్య పడవద్దని పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి శ్రీరామమూర్తి, నాగేంద్ర కిషోర్, హరి, మహేశ్వరరావు, బాబురావు, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నంబాలది బూటకపు ఎన్కౌంటర్

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

**టేకులపల్లి,మే21,ప్రజాజ్యోతి:** సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావును ఒరిస్సాలో అరెస్ట్ చేసి హత్య చేసి ఎన్కౌంటర్ కథ అల్లుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఇది ముమ్మాటికి బూటకపు ఎన్కౌంటర్ అని వారు అన్నారు. గురువారం టేకులపల్లి మండల కేంద్రంలో నిరసన తెలియజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు చేసిన బుటకపు ఎన్కౌంటర్ అన్నారు. పేరు, ప్రమోషన్ల కోసం హత్యలు చేసి చంపిన వారిలో 28 మంది ఆదివాసీ ప్రజలు, మావోయిస్టు పార్టీ నాయకులు ఉన్నారనీ వారు అన్నారు.నంబాల కేశవరావు 55 రోజులుగా కాల్పుల విరమణ శాంతి చర్చలు చేయాలని శాంతి చర్చల కమిటీ అనేక పార్టీలు, ప్రజా సంస్థలు, ప్రజలు గొంతు ఎత్తి ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వరుసగా దాడులు చేస్తూ ప్రజా నాయకులను చంపడం మానవత్వానికి, శాంతికి తీవ్రమైన విఘాతం అని వారు అన్నారు.మావోయిస్టు పార్టీ నుండి ఆరు లేఖలు ఒక ఇంటర్వ్యూ ద్వారా శాంతి చర్చలకు వస్తామని అని వారు తెలిపిన 2004 నాటి శాంతి చర్చలు కావంటూ నిజాయితీగా శాంతికి కట్టుబడ్డామని, ఆయుధ విసర్జన శాంతి చర్చల ఎజెండాలో చర్చిద్దామని వారు తెలిపిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ప్రభుత్వాలకు పదేపదే ప్రకటించే 'జనజీవన స్రవంతిలో' కలిసే విషయం సైతం తమ కేంద్ర కమిటీ చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపిన,దానికి అనుకూలంగా రెండు మూడు నెలలు అయిన కాల్పుల విరమణ ప్రకటించమని కేంద్ర ప్రభుత్వానికి నిజాయితీగా విజ్ఞప్తి చేసినారనీ వారి శాంతి చర్చల ప్రతిపాదనలోని నిజాయితీ సమాజం గమనించిందనీ కానీ పాలక ప్రభుత్వానికి అర్థమైనప్పటికీ వరుసగా నిర్మూలన దాడులు చేయడం రాజ్యాంగ వ్యతిరేకమైనదనీ, ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదనీ వారు అన్నారు.ఇది అప్రజాస్వామిక విధానం అని వారు అన్నారు.ఆధునిక ప్రజాస్వామ్య దేశాల చరిత్రలో చాలా అరుదైనది. దీని ద్వారా రాజ్యం అంటే ప్రభుత్వం అంటే సమాజంలో తీవ్ర వ్యతిరేకతకు అసంతృప్తికి దారితీస్తుందనీ శాంతి చర్చలు కావాలి అంటుంటే చంపడమే మార్గం ప్రభుత్వాలకు ముందుకు వెళ్తున్నాయి.ప్రజలు ఆదివాసీలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అన్ని పార్టీల శ్రేణులు ఆలోచించి ఉద్యమాలకు పూనుకోవా లని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపునిస్తుందనీ వారు అన్నారు.ఈ కార్యక్ర మంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు ఎట్టి నరసింహారావు,పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ ,శంకర్,భూక్య నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## జోగ నరసయ్య ఆశయ సాధనకై పోరాడుదాం: సిపిఎం



**గుండాల, మే 22, ప్రజాజ్యోతి :** ఆదివాసుల విప్లవ వీరుడు అమరజీవి జోగ నరసయ్య ఆశయ సాధనకై పోరాడుదామని సిపిఎం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని తూరుబాక గ్రామంలో జోగ నరసయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నరసయ్య విద్యార్థి దశ నుండే విద్యార్థి ఉద్యమాలతో పాటు విప్లవ భావాలతో అనేక పోరాటాల నిర్వహించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని, మండల కార్యదర్శి నుండి డివిజన్ కమిటీ సభ్యులుగా పనిచేసి చిన్నతనంలోనే అసువులు బాసారని తెలిపారు. నరసయ్య ఆశయ సాధనకు పార్టీ ఆధ్వర్యంలో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తోలం గోపి, దుగ్గి, రామ్మూర్తి, కల్తీ సమ్మయ్య, జగదీష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , మే 22, ప్రజాజ్యోతి :** భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యబలిహరణం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కెఓసి కార్మికుల సమస్యలపై మేనేజర్ కు వినతిపత్రం అందజేత

- బ్లాస్టింగ్ కార్మికులకు సింగరేణి ప్రకటించిన 5000 బోనస్ తక్షణమే చెల్లించాలి, ఐఎఫ్టియు డిమాండ్



**టేకులపల్లి, మే21, ప్రజాజ్యోతి :** కోయగూడెం ఎల్ఎస్ఎన్ఓబి లో విధులు నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ ఇతర విభాగాలలో కాంట్రాక్టు కార్మికులకు సుమారు 18 మందికి సింగరేణి ప్రకటించిన లాభాల బోనస్ నేటి వరకు చెల్లించకపోవడం బాధాకరమని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కేఓసి మేనేజర్ కి కార్మికులతో కలిసి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ 18 మంది కార్మికులు బోనస్ కు అర్హులు అయినప్పటికీ లిస్టులో పేర్లు నమోదై ఉన్నప్పటికీ బోనస్ నేటి వరకు చెల్లించలేదని అట్టి బోనస్ చెల్లింపుపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నపించుకున్నప్పటికిని ఫలితం లేకుండా పోయిందని వారు ఆరోపించారు. తక్షణమే అర్హులైన కార్మికులకు బోనస్ చెల్లించని యెడల పిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు తెలిపారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు బోనసు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గొగ్గల లక్ష్మయ్య, సమ్మయ్య, సంపత్, భూక్య శ్రీను, బానోతు శ్రీను, మాన్సింగ్, యాదగిరి, రత్నాచారి తదితరులు పాల్గొన్నారు .

## డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న డిఎస్ పి రెహమాన్

- అభినందించిన జిల్లా ఎస్ పి





**కొత్తగూడెం క్రైమ్, మే 22, ప్రజాజ్యోతి :** పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బం దికి బుధవారం హైదరాబాదు లోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కి కూడా ఈ గౌరవం దక్కింది. పొక్సో కేసు లలో త్వరతగతిన దర్యాప్తు పూర్తి చేసి కేసుల పరిష్కారానికి కృషి చేసినం దులకు గాను డీజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువా రం తన కార్యాలయంలో డిఎస్పీ రెహమాన్ ని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

- డిఎస్ పి రెహమాన్



**కొత్తగూడెం క్రైమ్, మే 22, ప్రజాజ్యోతి :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు, గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. భాగ్యరెడ్డి అసలు పేరు మ్యాదరి భాగయ్య అని, ఎన్నో పోరాటాల ఫలితంగా వర్మ అనే బిరుదు వచ్చిందని పేర్కొన్నారు. సమాజంలో అందరూ సమానమే అని, సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేసారని స్పష్టం చేసారు. అణగారిన, దళితుల అభివృద్ధికి విద్యాసంస్థలు నెలకొల్పి వారి జీవితాల్లో విద్య తో వెలుగులు నింపారని కొనియాడారు. జగన్ మిత్ర మండలిని స్థాపించి దళితుల చైతన్యం కోసం పాటుపడ్డారని వివరించారు. దేవదాసి, జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి వారి కోసం కృషి సల్పారని తెలిపారు. వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని, ప్రతిఒక్కరూ వారినీ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్.ఐ లాల్ బాబు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎం.టి.ఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం : కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 22, ప్రజా జ్యోతి :** దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం భావితరాలకు ఆదర్శం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘసంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారి చూపిన ఉద్యమ కారుడని, హక్కుల కార్యకర్త అన్నారు. దళిత పాఠశాలలు స్థాపించి బాల్య వివాహాలు, అంటరానితనం వంటి దురాచారాలపై ఉద్యమించారని ప్రశంసించారు. అహింస సమాజాన్ని స్థాపించి సంఘ సంస్కరణలకు, దళితుల అభ్యున్నతికి గట్టి పునాది వేశారన్నారు. మద్యపాన నిషేధం, గ్రంథాలయాల ఏర్పాటు వంటి కార్యక్రమాలలో తనదైన ముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సిపీఓ సంజీవ రావు, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఏ ఓ రామకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్, మే 22, ప్రజా జ్యోతి :** భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతి గదులు, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 426 అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ ,10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ, ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కోసం అవసరమైన ప్రొజెక్టర్లు, బోర్డులు తదితర అన్ని పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకమని కాబట్టి శిక్షణ తరగతులలో అభ్యర్థులకు భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాలల ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్ , మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నంబాల కేశవరావు ఎన్కౌంటర్ పై న్యాయవిచరణ జరగాలి

- యువతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి



**భద్రాచలం టౌన్, మే 22, ప్రజాజ్యోతి :** మావోయిస్టు అగ్రనేత , మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు ఎన్కౌంటర్ పై తీవ్ర అనుమానాలు వ్యక్తమ వుతున్నాయని యువతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డిఅన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు పార్టీలో తనదైన శైలిగా చురుగ్గా బెటాలియన్ ని నడుపుతూ మెరుపు దాడులకు కర్తగా ఉన్న బసవరాజ్ గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ పూర్తి బాధ్యతలు తీసుకోని పార్టీ ని నడిపిన ఒక సీనియర్ సుప్రీం లీడర్ ఇటువంటి ఒక చిన్న ఎన్కౌంటర్లో చనిపోవడం అనేది అనుమానాస్పద విషయంగా భావించి తక్షణమే సుప్రీంకోర్టు ఈ ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలని ఒక కమిటీని ఏర్పాటు చేసి చతిస్గడ్ లో జరుగుతున్న అన్ని ఎన్కౌంటర్లపై న్యాయవిచారణ జరగాలని యువతరం పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఏక పక్షంగా జరుగుతున్న కాల్పులు, ఎట్లాంటి యుద్ధమైన సరే ఇరుపక్షాల్లో నష్టం జరిగే ధోరణి కనపడుతుంది కానీ ఇక్కడ ఏకపక్షంగా కాల్పులు కేంద్ర బలగాలు 2000 నుంచి 10000 మంది కేవలం 10, 15 మంది మీద దాడులు చేయడం అనేది సరైన పద్ధతి కాదని, ఇప్పటికే ఎన్నో మార్లు మావోయిస్టు పార్టీ నుంచి శాంతి చర్చలకు లేఖలు విడుదల చేయడం జరిగిందని, పార్టీ సభ్యుడు రూపేష్ ఇంటర్వ్యూ ద్వారా కూడా తెలిపారు అని అన్నారు. శాంతి చర్చలకు సుముఖంగా ఉన్న మావోయిస్టు పార్టీ శాంతి మాకు అవసరం లేదు అనే ధోరణిలో లో కేంద్రం వ్యవహరిస్తూ దాడుల మీద దాడులు చేస్తూ దేశంలో ఒక యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నారు అని, రాబోయే తరాలకు కూడా ఒక యుద్ధ ప్రాతిపద్యాన్ని, నేర్పించుకుంటూ శాంతి అనే మాటకి తావు లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, కావున, ఈ ధోరణిని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని ఈ దాడులను ఆపి ఈ మరణా లను తగ్గించి, శాంతియుత వాతావరణంగా తీర్చిదిద్దాలని, కేంద్ర ప్రభుత్వా నికి సుప్రీంకోర్టు ఆదేశించాలని వేణుగోపాల్ రెడ్డి గుజ్జుల డిమాండ్ చేశారు.

## రాధాకృష్ణ దేవాలయంలో హనుమాన్ దీక్ష ఇరుముడులు

**పాల్వంచ(రూరల్), మే 22,ప్రజా జ్యోతి :** పాల్వంచ కేటీపీఎస్ లోని రాధాకృష్ణ దేవాలయంలో హనుమాన్ దీక్షపరులు ఇరుముడులు కట్టుకొని కొండగట్టు బయలుదేరి వెళ్లారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసుకున్న అనంతరం దీక్షపరులు ఇరుముడులు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శివరామకృష్ణ, బాలాజీ, నరసింహ, రమేష్, అశోక్, ప్రతాప్, తిరుపతి, దుర్గాప్రసాద్, శేషు, ప్రన్విత్, ఉపేందర్, శశి నందన్, ఉపేందర్ స్వామి, కాంగ్రెస్ నాయకులు సందు ప్రభాకర్, కేసులాల్ నాయక్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# స్పష్టత లేని సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల

- ఏ ప్రాధాన్యత ప్రకారం బిల్లులు విడుదల చేసారు
- గుగులోత్ భద్రు నాయక్ సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు

**పాల్వంచ(రూరల్), మే 22,ప్రజా జ్యోతి :** తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లుల విడుదలలో స్పష్టత లేకపోవడంపై రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12769 గ్రామపంచాయతీలకు గాను 153 కోట్లు మాత్రమే విడుదల చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తం గా సుమారు 1200 కోట్ల రూపాయల బకాయిలకు సర్పంచులవి ఎంత శాతం పెండింగ్ బకాయిలు విడుదల చేశారని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లుల విడుదలపై స్పష్టత కరువైందని, పెండింగ్ బిల్లులు ఎంత శాతం విడుదల చేశారో ప్రభుత్వం వివరించాలని కోరారు.గ్రామపంచాయతీ వారిగా బకాయిలు ఎన్ని, విడుదల చేసిన బిల్లులు ఎన్ని ,ఇంకా ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయనే వివరాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. గ్రామ ప ంచాయ తీల లో పాలకవర్గం లేక అవస్థలు పడుతున్న తరుణంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీలను నడిపిస్తున్నారని,పంచాయతీ కార్యదర్శులు వారి జీతాలను మొత్తం అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలకు వెచ్చిస్తున్నారని అన్నారు.పంచాయతీ కార్యదర్శుల



పెండింగ్ బిల్లులు ఎన్ని ఉన్నాయో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల వారీగా స్థఫ్, సీడీఫ్, సాఫ్సీ ల ద్వారా చేపట్టిన పనులకు ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి, ఇప్పటికి ఎంత విడుదల చేశారు, మిగిలినవి ఎన్ని అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అని చెప్తున్న ప్రభుత్వం అందాల పోటీలకు వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ, గ్రామాల్ని ఆదర్శముగా తీర్చిదిద్దిన తెలంగాణ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా సర్పంచుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నా,రాష్ట్ర సర్పంచుల సంఘం ఏడాదిన్నరగా ఎన్నో పర్యాయాలు పోరాటాలు చేసినా ప్రభుత్వం పెండింగు బిల్లులు ఇవ్వకుండా ఏళ్ళకి ఏళ్ళు సతాయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ధ్వజమెత్తారు.సర్పంచుల, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో స్థానిక సంస్థల నిర్వహణను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# అశేష పూజలందుకున్న అంజన్న





**చర్ల, మే22, ప్రజాజ్యోతి:** హనుమాన్ జయంతి సందర్భంగా చర్ల మండల కేంద్రంలోని త్రికూట దేవాలయం భక్తులతో నిండి పోయింది. దేవాలయం నందు కొలువై ఉన్న 22 అడుగుల ఆంజనేయస్వామికి ఆకు పూజ, సింధూరం, వడమాల వంటి విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదలు స్వీకరించారు. అనంతరం అమెరికాలోని సెయింట్ లూయిస్ వారిచే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సందర్భంగా చర్ల మండల కేంద్రంలోని త్రికూట దేవాలయం భక్తులతో నిండి పోయింది. దేవాలయం నందు కొలువై ఉన్న 22 అడుగుల ఆంజనేయస్వామికి ఆకు పూజ, సింధూరం, వడమాల వంటి విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదలు స్వీకరించారు. అనంతరం అమెరికాలోని సెయింట్ లూయిస్ వారిచే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

- మహిళల కోలాటాలతో పురవీధుల్లో భారీ ర్యాలీ





**ఆళ్ళపల్లి,మే22ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా హనుమాన్ సేన, ఆలయ అర్చకులు తిరునగిరి లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆళ్ళపల్లి పుర వీధులలో శ్రీరామ సంకీర్తనలతో మహిళలు కోలాటాలతో హనుమాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం ఐదున్నర గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గత 45 రోజులుగా కోలాటం నేర్చుకున్న మహిళలకు గజ్జకట్టు పూజ నిర్వహించామని, అనంతరం ఆళ్ళపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద హనుమాన్ చాలీసా పారాయణం, హోమం పూజలు నిర్వహించామని ఈ పూజా కార్యక్రమానికి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షం పొందారని అనంతరం తీర్థప్ర సాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారని వారు తెలిపారు. అనంతరం నరెడ్ల వెంకన్నమరియు హనుమాన్ సేన యూత్ బూరుగడ్డ వెంకటేష్, సంక కిరణ్ శంకర్ భక్తుల హరి యాసారపు కళ్యాణ్ పానుగంటి సతీష్ దీకొండ గణేష్ తులం నాగరాజు గుండెబోయిన రామకృష్ణ ఎల్లబోయిన సాగర్ నవీన్ నిఖిల్ చంద్రం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద మహిళల కోలాటాలతో సాయంత్రం వరకు ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, తెలగాని శ్రీను,సిరినోముల శ్రీను, సిరినోముల వజ్రం, కసనబోయిన నరేష్, సతీష్, రాజు, సందీప్, రాము, కోలాటం మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం : త్రీటౌన్ సిఐ శివప్రసాద్

**కొత్తగూడెం, మే 22, ప్రజాజ్యోతి :** ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ ఆంజనేయుడుదని ఆ స్వామినీ నమ్ముకున్న వారికి ఎలాంటి భయం అవసరం లేదని త్రీటౌన్ సిఐ శివప్రసాద్ అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఉదయం రైతు బజార్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశ నిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి ఆంజనేయుడి సొంతం అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా



జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కమిటీ నిర్వాహకులు సిఐను శాలువాతో సన్మానించించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేఖ రాజు, నమ్మి జగదీశ్, సుంకు కనకరాజు, పెద్దిరెడ్డి గోపి, అత్తులూరి అరుణ్, తెలంగాణ సురేష్, సుదర్శన్, నారాయణ సింగ్, ఏమునూరి శివ కృష్ణ, శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మాజీ స్పీకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత





**భద్రాచలం, మే 22, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి లు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలైన శ్రీలక్ష్మితాయారు, శ్రీ అభయాంజనేయస్వామి ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, మండల కన్వీనర్, కో-కన్వీనర్లు ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచందర్రావు, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోద్కుమార్, కొలల జయ ప్రేమ్ కుమార్ , సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, రామోజు రాముడు తదితరులు పాల్గొన్నారు.